## క్లుప్తంగా

### సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



బాధిత చిన్నారి తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

**మెంటాడ(గజపతినగరం రూరల్):** మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన ఏడాది చిన్నారి దాసరి నాన్సీ ట్యూమర్ వ్యాధితో బాధపడుతోంది. ఆ చిన్నారికి వైద్యం చేయించేందుకు తల్లిదండ్రులు రామచంద్రరావు, విజయలక్ష్మి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ గార తవుడు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసేలా చూడాలని ఎమ్మెల్యే అప్పలనరసయ్యను కోరారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.1.70 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును ముచ్చర్ల గ్రామంలో చిన్నారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే, నాయకులు శనివారం అందజేశారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ స్తంభాన్ని సరిచేయరూ..



పొలంలో కూలిపోయిన విద్యుత్ స్తంభం

**గజపతినగరం:** మిచాంగ్ తుఫాన్ వల్ల వీచిన ఈదురు గాలులకు మండలంలోని పాత శ్రీరంగరాజపురం గ్రామ సమీపంలోని ఓ విద్యుత్ స్తంభం పంట పొలంలో కూలిపోయింది. విద్యుత్ శాఖ సిబ్బంది నేటికీ స్తంభాన్ని సరిచేయలేదని రైతులు,గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

### 2న విద్యుత్ సరఫరా నిలుపుదల

**గజపతినగరం:** స్థానిక 11 కేవీ విద్యుత్ ఫీడర్ వద్ద మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జనవరి 2వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ బొబ్బిలి ఏఈ ఆవాల అనంతరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని పురిటిపెంట న్యూ కాలనీ,ఎస్సీ కాలనీ, మామిడిబంద కాలనీ, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, పాత ఎంపీడీఓ ఆఫీస్, జూనియర్ కళాశాల ప్రాంతాలకు, మారుతీ నగర్ కాలనీతో పాటు వెంకటాపురానికి విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### 17 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

**దత్తిరాజేరు:** మండలంలోని 17 సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని ఏఓ అనురాధ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వ్యవసాయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. రైస్ మిల్లుల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని, రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని మిల్లర్లను ఆదేశించామని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించి, అన్ని పత్రాలు సమర్పించిన రైతుల ఖాతాల్లో వారం రోజుల వ్యవధిలో బిల్లులు జమ చేయనున్నట్లు తెలిపారు.

### పుస్తక పఠనం అలవాటు కావాలి

**విజయనగరం ఫూల్‌బాగ్:** పుస్తక పఠనాన్ని యువత అలవాటు చేసుకోవాలని ట్రాఫిక్ డీఎస్పీ డి. విశ్వనాథ్ అన్నారు. శనివారం స్థానిక కోట జంక్షన్ వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ సంచార గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. బుక్‌హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ, నేటి యువత పుస్తకాలకు దూరమై, సోషల్ మీడియాకి దగ్గరయ్యారన్నారు. పుస్తకాలు చదవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై లోవరాజు, ఏఐటీయూసీ నాయకులు రంగరాజు, గౌరినాయుడు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న చేమకూర కవితా మైత్రి



చేమకూర కవితా వైభవాన్ని వివరిస్తున్న దశగ్రంథాల వేంకట సుబ్రహ్మణ్యం

**విజయనగరం టౌన్:** కౌముదీ పరిషత్ సాహిత్య, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బుక్కావీధిలో ఉన్న ఆర్యసోమయాజుల కాశీపతిరావు భవనంలో శనివారం రాత్రి నిర్వహించిన చేమకూర కవితామైత్రి విజయవిలాసం ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. ఫూల్‌బాగ్ జెడ్పీ పాఠశాల తెలుగు పండితుడు దశగ్రంథాల వేంకట సుబ్రహ్మణ్యం చేమకూర కవితామైత్రిని అభివర్ణించారు. అనంతరం ప్రముఖ రచయిత డాక్టర్ పీవీఎల్ సుబ్బారావు, సంస్థ అధ్యక్షుడు ధవళ సర్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మానాప్రగడ సాహితీ ఆయన్ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి దేవరాజు గోపాలకృష్ణ, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం సాకారం

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



గంట్యాడ మండలం నరవలో సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, తదితరులు

**మెంటాడ(గజపతినగరం రూరల్)/గంట్యాడ:** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గజపతినగరం మండలంలోని సీతారామపురంలో రైతు భరోసా కేంద్రం, పాతశ్రీరంగరాజపురంలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్, గంట్యాడ మండలం నరవ గ్రామంలో సచివాల యం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రేగుబిల్లిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతుభరోసా కేంద్రం నూతన భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజ లు ప్రభుత్వం సేవల కోసం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పని తప్పిందన్నారు. 500కు పైగా ప్రభుత్వ సేవలు గ్రామాల్లోనే సచివాల యాల ద్వారా అందుతున్నాయన్నారు. ప్రజలకు ఊళ్లలోనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. విద్య,



గజపతినగరం మండలం సీతారామపురంలో రైతుభరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

వైద్యరంగాల్లో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, నాడు- నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు ముంగిటకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అర కొరగా అమలు చేసిన పథకాలను సైతం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చిన వారికే మంజూరు చేసేవారని గుర్తు చేశారు. సీఎం జగనన్న పాలనలో పార్టీలకతీతంగా అర్హులకు ఇంటి వద్దే పథకాలు అందుతున్నాయని, ఎవరి సిఫార్సులూ అవసరం లేదని, ఎవరికీ రూపాయి లంచం ఇవ్వాల్సిన పని లేదని అన్నారు.గజపతినగరం, గంట్యాడ ఎంపీపీలు బెల్లాన జ్ఞానదీపిక, పీరుబండి హైమావతి, జెడ్పీటీసీలు గార తవుడు, వర్రి నరసింహమూర్తి, గజపతినగరం ఎంపీడీఓ కిశోర్ కుమార్, పీఆర్ డీఈ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, గంట్యాడ మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రంధి రాము నాయుడు, జేసీఎస్ కన్వీనర్ వెలగాడ రామసూర్యం, గజపతినగరం మాజీ జెడ్పీటీసీ మక్కువ శ్రీధర్, గజప తినగరం మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు సామంతులు పైడిరాజు, నరవ, రేగుబిల్లి సర్పంచ్‌లు పతివాడ భాస్కరావు, కృష్ణమూర్తి, ఎంపిటీసీలు మోపాడ అప్పలరాజు, మెరుపుల అవతారం, సీతారామపురం సర్పంచ్ తుంపిల్లి కాంతమ్మ, పాతశ్రీరంగరాజపురం సర్పంచ్ కామునాయుడు, సీనియర్ నాయకులు నారాయణ మూర్తిరాజు, పి.నారాయణమూర్తి, మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, కిలపర్తి అప్పల నాయుడు, లచ్చిరెడ్డి కృష్ణ, పిల్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకూడదు




సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు

**జామి:** రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించుకునే ప్రక్రియలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సబ్బవరపు అరుణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా శాఖల వారీగా ప్రగతి, సమస్యలపై చర్చించారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జనవరి నెల నుంచి సామాజిక పింఛన్‌ను ప్రభుత్వం రూ.3 వేలకు పెంచిందని, ఈ పింఛన్ల పంపిణీతో పాటు వైఎస్సార్ చేయూత కార్యక్రమాలు పండగలా చేపట్టాలన్నారు. జెడ్పీటీసీ సరయు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు అందిస్తున్న సున్నా వడ్డీ పథకంపై లబ్ధిదారులకు సరైన అవగాహన లేదన్నారు. ఈపథకంపై లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వెలుగు ఏపీఎం మధుమహేష్‌ను ఆదేశించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి సున్నా వడ్డీ పథకం ద్వారా ఒక్కో సభ్యురాలికి ఎంత డబ్బు వచ్చింది, సంఘానికి ఎంత సున్నా వడ్డీపథకం వచ్చిందనేది తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన మరింత మెరుగ్గా చేపట్టేందుకు సరైన చర్యలు తీసుకోవాలని,అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శించాలని సూచించారు. ఏఓ కిరణ్‌కుమార్ మాట్లాడు తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఈకేవైసీ,తదితర అంశాలను వివరించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇప్పటి వరకు మండలంలో 30 శాతం కొనుగోళ్లు పూర్తి చేశామని చెప్పారు. వైద్యాధికారులు సామ్రాజ్యలక్ష్మి, కె.వి.ఎస్.పద్మావతి మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను గ్రామాల్లో పంపిణీ చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య ఖర్చుల వ్యయ పరిమితిని రూ. 25 లక్షల వరకు ప్రభుత్వం పెంచినట్లు చెప్పారు. వెలుగు ఏపీఎం మాట్లాడుతూ వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద గత మూడేళ్లలో మండలంలోని డ్వాక్రా సంఘాలకు సుమారు రూ.2.50 కోట్లు వచ్చిందని తెలిపారు. వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,మండల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్నే మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరం



ఎమ్మెల్సీ రఘురాజు దంపతులను సన్మానిస్తున్న నాయుడుబాబు, తదితరులు

**కొత్తవలస:** జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్‌కు చారిత్ర అవసరమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అన్నారు. 'జయహో జగనన్న- చలో తిరుపతి' నినాదంతో జగన్ మోహన్‌రెడ్డి మరో మారు ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ రఘురాజు ఇటీవల చేపట్టిన తిరుమల పాదయాత్ర విజయ వంతమైంది. ఈనేపథ్యంలో ఎమ్మెల్సీ రఘురాజు,ఆయన భార్య సుధారాజును నెక్కల నాయుడుబాబు కొత్తవలసలోని తన క్యాంప్ ఆఫీస్‌లో శనివారం ఘనంగా సన్మానించారు. నాయుడుబాబు మాట్లాడుతూ రఘురాజు చేపట్టిన పాదయాత్ర తన సొంతానికి కాదని, పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్న జగనన్న క్షేమం కోసమని తెలిపారు. రఘురాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా కృషి చేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి, నవరత్న పథకాల వైస్ చైర్మన్ నారాయణమూర్తి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ యువరక్తంతో నిండిన పార్టీ అన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. కొత్తవలస,ఎస్.కోట జెడ్పీటీసీలు నెక్కల శ్రీదేవి, ఎం.వెంకటలక్ష్మి, వేపాడ, ఎస్.కోట ఎంపీపీలు దొగ్గ సత్యవంతుడు, ఎస్.సోమేశ్వరరావు, ఎల్.కోట మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జోనల్ పంచాయతీరాజ్ చైర్మన్ మెరపల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ రాజేశ్వరరావు, మేలాస్త్రి అప్పారావు, ఎస్.కోట నియోజకవర్గంలోని అయిదు మండలాలకు చెందిన పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడుతోంది టీడీపీ నాయకులే...

- రైస్ మిల్లులు అధికంగా ఉన్నది వారికే
- టీడీపీ ఏజెంట్‌లా ఈనాడు పత్రిక వ్యవహరిస్తోంది
- భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడే హక్కు టీడీపీ వారికి లేదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



సీతారామపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

**గంట్యాడ/మెంటాడ (గజపతినగరం రూరల్):** గజపతినగరం నియోజకవర్గంలో టీడీపీ నాయకులకే రైస్ మిల్లులు అధికంగా ఉన్నాయని, ధాన్యం సేకరణకు సంబంధించి నిబంధనల కంటే ఎక్కువ ధాన్యం ఇవ్వాలని వారే రైతులను ఇబ్బంది పెడుతున్నారని గజపనతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆరో పించారు. గంట్యాడ మండలంలోని నరవ, గజపతిన గరం మండలంలోని సీతారామపురంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో ఆయన మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతుండడంతో టీడీపీ నాయకులు, ఎల్లో మీడి యా, ఎల్లో పత్రికలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకులకు వంతపాడుతూ ఆ పార్టీ ఏజెంట్‌లా ఈనాడు పత్రిక వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో విత్తనా లు, ఎరువులు, గిట్టుబాటు ధర కోసం రైతులు రోడ్డు ఎక్కిన విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తు చేసుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను(ఆర్బీకే) ఏర్పాటు చేశారని, ఆ కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు అందజే స్తుండడంతో పాటు ధాన్యం కొనుగోలు కూడా చేస్తున్నారని చెప్పారు. రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సాగు పెట్టుబడి అందజేస్తున్నామని, రైతు సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరుగుతుంటే ఎల్లో మీడియా, టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని, రైతులు ఎక్కడా ఫిర్యాదు చేయకపోయినప్పటికీ, రైతులు నష్టపోతున్నారని మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 30 శాతం ధాన్యం కొనుగోలు చేశామని, జనవరి నెలాఖరుకు శతశాతం కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**పచ్చమీడియావి పిచ్చి రాతలు**

శుక్రవారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు, పింఛన్లు తదితర అంశాలపై చర్చ జరిపితే ... జెడ్పీ సమావేశాన్ని పార్టీ ప్రచారం కోసం వాడుకున్నామని పచ్చమీడియా పిచ్చిరాతలు రాయడం సరైంది కాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడుకి లేదన్నారు. సుగర్ ఫ్యాక్టరీని ఎన్‌సీఎస్‌కు అమ్మేసింది టీడీపీ హయాంలోనే కదా అన్న సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. సుగర్ ఫ్యాక్టరీని తామే తెరిపించామని చెప్పారు. ఫ్యాక్టరీని నడపాలంటే లక్ష టన్నుల చెరుకు ఉండాలని, ప్రస్తుతం 10 వేలు టన్నులు కూడా లేదని, వాస్తవ పరిస్థితి తెలుసుకోకుండా మాట్లాడితే ఎలా అని అన్నారు. కె.ఏ.నాయుడుకి టీడీపీ టిక్కెట్ ఇస్తుందో లేదోనన్న ఆందోళనతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు టీడీపీని నమ్మే స్థితిలో లేరన్నారు. రైసు మిల్లుల వద్ద వాటాలు తీసుకున్న సంస్కృతి మీదేనని ఆరోపించారు. దోచుకోవడం, దాచుకోవడం టీడీపీ నాయకులకు అలవాటేనని విమర్శించారు. తనకు 500 ఎకరాలు ఉన్నాయని అంటున్న వారు, అవి చూపిస్తే వారికే వాటిని రాసిఇచ్చేస్తానని అన్నారు. 2024 ఎన్నికల్లో మహిళలకు పుస్తెలతాడు, బంగారు గాజులు ఇస్తామని మరోసారి టీడీపీ నాయకులు మోసపూరిత మాటలు చెప్పడానికి రెడీ అవుతున్నారని ఎద్దేవా చేశారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. అనేక గ్రామాలకు తారు రోడ్లు వేయించామన్నారు. సామాజిక పింఛన్‌ను జనవరి నుంచి రూ.3 వేలు అందించనున్నామని , నియోజకవర్గంలో 4వ తేదీన పింఛన్ల పంపిణీ చేపడతామన్నారు. జనవరి 24న వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీని గంట్యాడ మండలంలోని కొఠారుబిల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశాల్లో గంట్యాడ, గజపతినగరం మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టుల పంపిణీ



బొండపల్లి: క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులు, టోపీలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, అధికారులు




శృంగవరపుకోట: వేపాడలో క్రీడాకారుడికి టీషర్ట్, టోపీ అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

**బొండపల్లి:** 'ఆడుదాం-ఆంధ్రా' టోర్నమెంట్‌లో భాగంగా మండల కేంద్రంలో క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. క్రీడాకారులకు ప్రభుత్వం సమ కూర్చిన స్పోర్ట్స్ టీషర్టులతో పాటు టోపీల ను ఎంపీపీ చల్లా చలంనాయుడు శనివారం పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని 17 సచివాలయాల పరి ధిలో వివిధ క్రీడా పోటీలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్రీడాకారులందరికీ ప్రభుత్వం స్పోర్ట్స్ టీ షర్టులు, టోపీలు అందజేసిందన్నారు.ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్, బొండపల్లి సర్పంచ్ బొండపల్లి ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**శృంగవరపుకోట:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం-ఆంధ్రా' టోర్నమెంట్‌లో భాగంగా వేపాడ ఉన్నత పాఠశాల మైదానంలో సచివాలయాల స్థాయి క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్లకు ఎమ్మెల్సీ రఘురాజు మండల నాయకులతో కలిసి టీషర్ట్‌లు అందజేశారు.



దత్తిరాజేరు: మరడాం ఉన్నత పాఠశాలలో క్రికెట్ క్రీడాకారులతో నాయకులు

**ఉల్లాసంగా...**

**దత్తిరాజేరు:** మండంలంలో 'ఆడుదాం- ఆంధ్రా' క్రీడా పోటీలు గ్రామాల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగుతున్నాయి. మరడాం, రామచంద్రాపురం ,దత్తిరాజేరులో శనివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు.

## సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి అచ్యుతరావు

**విజయనగరం:** వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులు పెద్దలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి అచ్యుతరావు ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు పేద క్రీడాకారులకు నాగార్జున డెంటల్ కేర్ వైద్యుడు నాగార్జున రూ.10 వేల విలువ చేసే బ్యాడ్మింటన్ రాకెట్‌లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ, క్రీడాకారులు కె.లోకేష్, బి.హర్షిత్, జి.నవనీత్, డి.దిలీప్‌లు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్‌వీ రమణ, బ్యాడ్మింటన్ కోచ్ జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



క్రీడాకారులతో డాక్టర్ నాగార్జున, క్రీడాపాధికార సంస్థ అధికారి అచ్యుతరావు, తదితరులు

## దరియాఖాన్ బాబా గంధ మహోత్సవాలు

**విజయనగరం టౌన్:** పట్టణంలోని కోట్ల మాదప్ప వీధిలో వెలిసిన హజరత్ సయ్యద్ దరియాఖాన్ బాబా ఉరుసు చందనోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర ఖురాన్ పఠనం, సలామ్, గుసుల్, సాదల్, మలాద్, తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దర్గా ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ సిద్దిక్, దరియాఖాన్ బాబా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆజీమ్, బాబా, బహద్దూర్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ



బాధిత చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

**విజయనగరం టౌన్:** ది గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న హెచ్ఐవీ బాధిత కుటుంబాల్లోని 50 మంది చిన్నారులను శనివారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. విజయా నెట్‌వర్క్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు పెసలు, శనగలు, రాగిపిండి, బెల్లం, వేరుశనగ వంటి సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, ఉపాధ్యక్ష్యుడు కేఆర్‌కే రాజు, కోశాధికారి రవికుమార్, సహాయ కార్యదర్శి హరగోపాల్, సభ్యులు జయ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక సమ్మేళనం

**లక్కవరపుకోట:** మండల కేంద్రానికి సమీపంలోని గ్రీన్ సిటీ లేఅవుట్‌లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళనం శనివారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ సనాతన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హిందూ ధర్మం, సంస్కృ తి, సంప్రదాయాల పరిరక్షణ కోసం సరమరతసేవా ఫౌండేషన్ చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ప్రతీ ఒక్కరు సేవా గుణం, దైవభక్తి కలిగి ఉండాలన్నారు. అనంతరం భజన,పండర భజన,తప్పెటగుళ్ల,కోలాటం,గరిడి,ఎరుకులపాట,డప్పు, తదితర కళాకారులతో కలిసి శోభాయాత్ర నిర్వహించారు.



మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి

ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు జాగారపు కృష్ణ, సుంకరి లక్ష్మి, కొరుపోలు అప్పారావు, ద్వారపూడి సత్యారావు, ఏడువాక మణికంఠ, పాలమరశెట్టి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి ఒకటిన సేవా కార్యక్రమాలు

**విజయనగరం:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి ఒకటో తేదీన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నగరంలో అందుబాటులో ఉండరని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. అలాగే ఆరోజు ఉదయం 10:30 గంటలకు కోలగట్ల స్వగృహంలో కేక్ కట్ చేయడంతో పాటు వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



ఒమ్మిలో ఘన జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**నెల్లిమర్ల రూరల్:** మండలంలో ఒమ్మి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ఆ విభాగం వలంటీర్లు శనివారం అవగాహన కల్పించారు. యూనిట్ ఇన్ చార్జ్‌లు వర్రి గాయత్రి, అంబళ్ల రామలక్ష్మి ఆధ్వర్యంలో బొప్పాయి పంట సాగులో ఘన జీవామృతం ఎలా పిచికారీ చేయాలో రైతులకు వివరించారు. ఎకరాకు 400 కిలోల దేశీ ఆవుపేడ, 2 కిలోల పప్పు దినుసుల పిండి, 2 కిలోల బెల్లం, గుప్పెడు పుట్ట మట్టి, తగినంత ఆవు మూత్రం వేసి బాగా కలుపుకోవాలన్నారు. సిద్ధమైన ఘన జీవామృతాన్ని ఉండల్లా తయారు చేసి వారం రోజుల తరువాత పొలా ల్లో వేసుకోవాలన్నారు. దీనివల్ల భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ, దుర్గారావు పాల్గొన్నారు.